# శ్రీ లక్ష్మీనరసింహస్వామి శతకం



## ఓం శ్రీ లక్ష్మీ నరసింహాయ నమః

**శ్రీలక్ష్మీనరసింహస్వామి (కొమ్మాల,వరంగల్) కృపతో**
**శనివారం, ఆగస్టు 25, 2012 మొదలుపెట్టాను. రెండవ శతకంగా**
**శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవుని మీద రాయాలనుకున్న, ఆ ప్రయత్నమే**
"మానవా! పరహింసను మానరా... నరసింహను వేడరా"
**అనే మకుటంతో రాయడం మొదలుపెట్టాను.**
(నరహరి చరణం నమ్మిన వారికి నరకభయం లేదు ఎన్నటికి)

- ములుక సదానందం.

# ముందు మాట

నేటి స్కూళ్లలో గదుల మధ్య పుస్తకంలోని పాఠాలు చెబుతున్నారు కాని జీవిత పాఠాలు నేర్పడంలేదు. విద్యార్థులకు పాఠాలు నేర్పి జీవితంలో గొప్ప వ్యక్తులను తయారుచేసేందుకు, లక్ష్యాలను గోల్స్‌లను సాధించాలని బట్టిపట్టి నాలుగు గోడల మధ్య బంధించి చదివిస్తున్నారు. ఒకవేళ ఆ గమ్యాలను చేరుకోలేనినాడు సాదాసీదాగా కూడా ఉన్నంతలో బతకడం నేర్చుకొని తర్వాతనైనా మన కలలను సాధించుకోవాలి, అంతవరకు ఓపికపట్టాలి అని చెప్పడంలేదు, విద్యార్థులు కూడా అది గ్రహించడంలేదు. ఈ లోపే జరగరానిది జరిగిపోతోంది. కొంతమంది జీవితాలు రాలిపోతున్నాయి.

ఈ శతకంలో పూర్తిగా మన నిజ జీవితంలో ఎదురయ్యే సన్నివేశాలను సమస్యలను ఏవిధంగా సాధించుకోవాలో కొద్దిమాటల్లో చెప్పటానికి ప్రయత్నించాను. వాటిని చదివి జీవితంలో ఎప్పటికైనా సమస్యలు సృష్టించని సమాజాన్ని మనం నిర్మించేందుకు ప్రయత్నిద్దాం.

*- ములుక సదానందం బి.ఎ.బి.ఇడి.*

*చరవాణి: 929 146 1171.*

*హైదరాబాదు.*

*(ఈ పుస్తకం నాకు జన్మనిచ్చిన మా అమ్మ 'ములుక యాకమ్మ'కు అంకితం ఇస్తున్నాను)*

1. మంచితనంతో పెంచుకోవాలి మమకారము
మగధీరునికైన ఉండకూడదు అహంకారము
సమాజం చేస్తుంది అప్పడె నీకు సత్కారము
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

2. ఆర్థిక బలం ఉంటేనె శారీరక ఆనందం
మంచిమాటలతో చెలిమి చేసుకుంటనె మానసిక వినోదం
ఆనందమైన విషాదమైన-హద్దుమీరితె విఘాతం
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

3. కోరికలన్ని తీర్చుకోవాలని తాపం
కోరినవన్ని అందకపోతె కోపం
కోపతాపాలు అదుపులో-ఉండకపోతె అవే నీకు శాపం
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

*శనివారం, ఆగస్టు 25, 2012*

4. కల్తీ కల్లు తాగి కాటికిపోతె
చీప్ లిక్కర్‌తో లింబ్స్ లివర్ పాడైతె
భార్యపిల్లలు బజారు పాలైతరు జాగ్రత్త
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

5. ఆలిపై ఉండకూడదు అనుమానము
అదేపనిగ ఆలోచించకు అస్తమానము
ఆలిని ఆరాధిస్తె-ఆమె నీకు చేస్తుంది సన్మానము
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

6. అందరూ నిన్ను ప్రేమిస్తె అభిమానము
కొందరు నిన్నుచూసి నవ్వితె అవమానము
అభిమాన అవమానాలందు-ఉండాలి మనసు సమానము
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

7. జీవితానికి అనుభవం తోడైతె ఓ స్మృతి
జిందగికి ఆక్సిడెంట్ జతైతె ఓ మృతి
జీవితనావకు తప్పక ఉండాల్సిందే ఓ ధృతి
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

*సోమవారం, సెప్టెంబర్ 10, 2012*

8. బంగారంలాంటి భార్యను ఇంట్లొ పెట్టుకుని
సింగారించుకున్న ఉంపుడుగత్తెను ఊర్లోనె ఉంచుకుంటె
పట్టుపడితె పదిమందిలో పరువుపోతుందని పరుగోపరుగు
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

*శనివారం, సెప్టెంబర్ 15, 2012*

9. కోట్లల్లొ యాక్టర్లు పన్నులు కట్టేరు
కోట్ల మంది ప్రజల పొట్టలు కొట్టేరు
వాళ్లు కట్టె పన్నులన్ని-ప్రజలనుండి దోచిన సొమ్మె
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

*బుధవారం, సెప్టెంబర్ 26, 2012*

10. వివాహబంధం వివాదాలబంధమైతె
కన్నబిడ్డలకు ప్రేమకరుణకారుణ్యాలు కరవైతె
సమాజం సమస్యల సుడిగుండం-జీవితం గమ్యంలేని గాలిపటం
మానవా! పరహింసను మానర... నరసింహను వేడరా!!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1932**

* * *